తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 | సంచిక: 52 | పేజీలు: 4 | ఎడిటర్ : బక్క రవీందర్ | ప్రచురణ: తెలంగాణ | శనివారం 21-09-2023 | వెల: 5/రూ -

## అమృత్ టెండర్లలో అవినీతి నిగ్గు తేల్చండి

**టెండర్ల అవకతవకల్లో సీఎం బావమరిదికి భాగస్వామ్యం**

**కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు కేటీఆర్ లేఖ**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతున్న అంశంలో జోక్యం చేసుకొని నిజాలను నిగ్గు తేల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహర్‌లాల్ కట్టర్, టోచన్ సాహూలకు కేటీఆర్ శుక్రవారం లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో

## ఓటుకు నోటు కేసులో
# జోక్యం చేసుకోవద్దు

- సీఎం రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టు ఆదేశం
- ఏసీబీ డీజీ ముఖ్యమంత్రికి రిపోర్ట్ చేయాల్సిన అవసరం లేదు
- ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ జరపాలి
- భవిష్యత్తులో సీఎం జోక్యంపై ఆధారాలు ఉంటే కోర్టుకు వెళ్లొచ్చునని స్పష్టీకరణ
- కేసును వేరే కోర్టుకు బదిలీ చేయడానికి నిరాకరణ



న్యూఢిల్లీ: ఓటుకు నోటు కేసు విచారణలో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణకు సంబంధించి ఏసీబీ డైరెక్టర్ జనరల్ ముఖ్యమంత్రికి నివేదిక ఇవ్వరాదని, ఆయనకు రిపోర్ట్ చేయాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేసింది.

2లో

## గత సర్కారు పవిత్రమైన తిరుమలను పూర్తిగా అపవిత్రం చేసింది..!

**జంతువుల కొవ్వు వాడడం దారుణం**

**హిందూ సమాజం మొత్తం ఈ ఘటనను ఖండిస్తోంది**

**హిందువుల మనోభావాలు దెబ్బతీసిన అప్పటి అధికారులపై చర్యలు తీసుకోవాలి : కంసాని మయూరి**







## ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో'
## ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన

- ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం
- గత ప్రభుత్వానికి..మాకు తేడా చూడండి
- జగన్ లాంటి సిఎంను తాను జన్మలో చూడలేదు
- కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వెల్లడి

ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలావుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

2లో

## నెలవారీగా నిధులు
# వారం వారం సమీక్ష

- 20 నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డితో కలిసి టన్నెల్ పరిశీలన
- ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష



నల్లగొండ: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకం పనులను పూర్తి చేసేందుకు నెలవారీగా నిధులు ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. టన్నెల్‌ను ప్రతినెలా రెండు వైపులా 400 మీటర్లు తవ్వితే రూ.14 కోట్లు ఖర్చు అవుతుందని, ఆ నిధులు ఇచ్చేందు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఒక్కోవైపు 300 మీటర్ల చొప్పున తవ్వినా నిధులను ఇస్తామని చెప్పారు. ఈ లెక్కన 20 నెలల్లో ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం ఉంటుందని కాంట్రాక్టు సంస్థ వెల్లడించిందన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా మన్నేవారిపల్లి వద్ద చేపట్టిన ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పనులను శుక్రవారం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం నీటిపారుదల శాఖ, విద్యుత్ అధికారులతో అక్కడే సమీక్షించారు.

2లో

## హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ

**అన్ని ప్రభుత్వ శాఖలకు ఉన్న అధికారాలు హైడ్రాకు..**

**సంస్థకు చట్టబద్ధత కూడా కల్పించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం**

**కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, కోమటిరెడ్డి**

## తిరుపతి లడ్డూ కల్తీపై రాహుల్ గాంధీ షాకింగ్ కామెంట్స్..



తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్ర ప్రసాదంగా భావించే లడ్డూ కల్తీ చేయడంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఈ అంశంపై క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న..

## జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్

**బాధితురాలిపై మాస్టర్ అఘాయిత్యాలెన్నో**

- 'అల వైకుంఠపురం'తో ఇరువురికి పరిచయం
- షూటింగ్‌ల పేరుతో వేరే ప్రాంతాలకు తీసుకెళ్లి అత్యాచారం
- బాధితురాలి తల్లికి కూడా ఈ విషయాలు చెప్పిన వైనం
- రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు

2లో

## అర్బన్ నక్సల్స్, తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తున్నాయి

**ఆ పార్టీలోకి విద్వేష భూతం ప్రవేశించింది: మోదీ**



వార్తా: విపక్ష కాంగ్రెస్‌లోకి విద్వేష భూతం ప్రవేశించిందని, అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ (సమాజాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులు) ఆ పార్టీని నడిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

# గత సర్కారు పవిత్రమైన తిరుమలను పూర్తిగా అపవిత్రం చేసింది..!

(కందుకూరు పట్టణ టిడిపి తెలుగు మహిళల ఆర్గనైజింగ్ సెక్రటరీ): కందుకూరు బ్యూరో,సెప్టెంబర్ 20(డైలీ రిపోర్ట్): భక్తులు తిరుమల లడ్డు అంటే ఎంతో పవిత్రంగా భావిస్తారు.ఇప్పుడిదీ చాలా వివదాస్పదంగా మారింది. శ్రీవారికి మనదేశంలోనేకాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్లాది మంది భక్తులు ఉన్నారు.ఈ క్రమంలో తాజాగా తిరుమల లడ్డులో ఉపయోగించే పదార్థాలలో.. జంతువుల కళేబరాలు ,కొవ్వు వాడడం అనేది చిన్న తప్పు కాదని దీనిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలి .దీనిపై చాలా మంది భక్తులు తీవ్ర మనోవేదనకు లోనౌతున్నరు అని కందుకూరు పట్టణ టిడిపి తెలుగు మహిళ ఆర్గనైజర్ సెక్రెటరీ కంసాని మయూరి అన్నారు. దీనిపై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొవాలని కంసాని మయూరి డిమాండ్ చేశారు.

# తిరుపతి లడ్డూ కల్తీపై రాహుల్ గాంధీ షాకింగ్ కామెంట్స్..

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్ర ప్రసాదంగా భావించే లడ్డూ కల్తీ చేయడంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఈ అంశంపై క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు తీవ్ర కలకలం రేపుతున్నాయన్నారు. కోట్లాది మంది భక్తులు కొలిచే దేవుడు తిరుమల శ్రీవారు అని పేర్కొన్నారు. అలాంటి పుణ్యక్షేత్రంలో తయారు చేసే ప్రసాదంలో కల్తీ జరగడం ఆందోళనకరం అని పేర్కొన్నారు. ఈ సమస్య ప్రతి భక్తుడిని బాధపెడుతుందన్నారు. ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సి అవసరం ఉందని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు రాహుల్ గాంధీ. కలియుగ వైకుంఠం.. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అపచారంతో యావత్ ప్రపంచంలోని శ్రీవారి భక్తలు కలవరానికి గురవుతున్నారు. పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ల్యాబ్ రిపోర్ట్ రావడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేపుతోంది. కేంద్ర ప్రభుత్వ పెద్దలు సైతం ఈ అంశంపై స్పందించి.. అసలేం జరిగిందని ఆరా తీస్తున్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తోంది. కల్తీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. ఈ నేపథ్యంలో ఈ కల్తీ అంశం ఎంత వరకు వెళ్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

# ఓటుకు నోటు కేసులో జోక్యం చేసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ జరపాలని సూచించింది. ఈ కేసు విచారణను తెలంగాణ నుంచి భోపాల్‌కు బదిలీ చేసేందుకు నిరాకరించింది. ఓటుకు నోటు కేసు విచారణను హైదరాబాద్ నుంచి మధ్యప్రదేశ్‌లోని భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు మరో ముగ్గురు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణలో ఈ కేసుపై నిష్పక్షపాత విచారణ సాధ్యం కాదని పిటిషనర్లు పేర్కొన్నారు. వారి తరఫున సీనియర్ న్యాయవాది సీఏ సుందరం వాదనలు వినిపిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోం శాఖ బాధ్యతలు కూడా చూస్తున్నందున ఏసీబీ కేసులు నేరుగా ఆయన ఆ్యదీనంలోనే ఉన్నాయని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కేసు విచారణను తెలంగాణ నుంచి భోపాల్‌కు మార్చాలని విన్నవించారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి దీనిని పర్యవేక్షించేలా ఆదేశాలివ్వాలని కోరారు. అయితే ఈ పిటిషన్ రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని రేవంత్‌రెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. ఈ కేసు విచారణ సగంలో ఉందని.. విచారణను గత ప్రభుత్వంలో నియమించిన ప్రాసిక్యూటరే నిర్వహిస్తున్నారని చెప్పారు.

# 100 రోజుల్లో సూపర్ సిక్స్ లేదు.. సెవెనూ లేదు: వైఎస్ జగన్

చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ తిరోగమనంలో ఉన్నాయన్నారు. గోరు ముద్ద గాలికి ఎగిరిపోయిందని, ఆరోగ్య శ్రీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయనే విషయాన్ని వైఎస్ జగన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటివరకూ వసతి దీవెన, విద్యా దీవెను కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. 108, 104 ఉద్యోగులకు ఇప్పటివరకూ జీతాలు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ ప్రజల జీవితాలతో ఆటలాడరని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. శుక్రవారం( సెప్టెంబర్ 20) తాడేపల్లిలో ప్రెస్‌మీట్ నిర్వహించిన వైఎస్ జగన్.. చంద్రబాబు 100 రోజుల పాలనను తూర్పారబట్టారు.

# అమృత్ టెండర్లలో అవినీతి నిగ్గు తేల్చండి

దాదాపు రూ.1,500 కోట్లు విలువ చేసే పనులు ముఖ్యమంత్రి సొంత బావమరిది కంపెనీకి అర్హతలు లేకున్నా కట్టబెట్టారన్న ఆరోపణల్లో నిజాలు బయట పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఈ అంశంలో సమాచారం ఇవ్వడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి బావమరిది ఈ మొత్తం వ్యవహారంలో భాగస్వామిగా ఉన్నారన్నారు. అమృత్ పథకంలో గత తొమ్మిది నెలలుగా జరిగిన ప్రతి టెండర్లను సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ టెండర్లను రద్దు చేయాలని కేటీఆర్ కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేసిన ఓ కంపెనీకి దాదాపు 40 శాతానికి పైగా అంచనాలు పెంచి మరీ పనులను అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. అమృత్ టెండర్ల సమాచారాన్ని బహిర్గతం చేయాలని, టెండర్లు దక్కించుకున్న కంపెనీల వివరాలను ప్రజల ముందు పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది సుజన్‌రెడ్డికి చెందిన కంపెనీ ఇతర కంపెనీలతో కలిసి రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ప్రాజెక్టుల కాంట్రాక్టులను ఎలాంటి అర్హతలు లేకున్నా దక్కించుకుంటున్న విషయాన్ని తన లేఖలో కేటీఆర్ ప్రస్తావించారు.

# జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తీవ్రమైన లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా అలియాస్ జానీ మాస్టర్‌కు న్యాయస్థానం 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించింది. జానీ వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న బాధితురాలు (21) తనపై జానీ మాస్టర్ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఈనెల 15న పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అప్పటినుంచి పరారీలో ఉన్న జానీని గురువారం గోవాలోని గ్రాండ్ లియోనీ రిసార్ట్‌లో సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించారు. ఆస్పత్రిలో వైద్య పరీక్షల తర్వాత నార్సింగి పోలీసులు అతడిని శుక్రవారం మధ్యాహ్నం రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లిలోని కోర్టులో హాజరు పరిచారు. దీంతో జానీ మాస్టర్‌కు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య జానీ మాస్టర్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. నార్సింగి పోలీసులు న్యాయస్థానానికి సమర్పించిన రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన అంశాలను పొందుపరిచారు.

**చిన్నతనం నుంచే డ్యాన్స్‌పై మక్కువ..**

బాధితురాలికి చిన్నతనం నుంచే డ్యాన్స్ అంటే మక్కువ ఉండటంతో ఆమె తల్లిదండ్రులు నృత్య శిక్షణ ఇప్పించారు. తర్వాత వివిధ ప్రాంతాలలో స్టేజ్ షోలు ఇస్తుండేది. ఈ క్ర మంలో 2017లో పదో తరగతి చదువుతున్న క్రమంలో బాధితురాలికి ఢీ%-%11 డ్యాన్స్ షోలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీంతో తల్లితో సహా కలసి తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చింది. ఈ షోకు న్యాయనిర్ణేతగా నిందితుడు జానీ మాస్టరే వ్యవహరించా డు. అనంతరం బాధితు రాలు ఢీ%-%12లోనూ పా ల్గొంది కానీ మధ్యలోనే ఆమెను తొలగించారు. ఆ తర్వాత కొద్ది రోజులకు జానీ మాస్టర్ బృందంలోని సభ్యురాలు దర్శిని బాధితురాలికి ఫో న్ చేసి మాస్టర్‌కు అసిస్టెంట్‌గా పనిచేస్తావా? అని అడిగింది. దీంతో ఒప్పుకున్న బాధితురాలు 2019 డిసెంబర్ 15న హైదరాబాద్‌కు వచ్చింది.

**డోర్ వెనకాల దాక్కొని..**

అప్పటికే జానీ మాస్టర్ గది తలుపులు తెరిచి, వెనకాల దాక్కొని ఉన్నాడు. బాధితురాలు గది లోపలికి వెళ్లగానే ఒక్కసారిగా తలుపులు మూసేసి, లాక్ వేసేశాడు. దీంతో



భయపడిపోయిన బాధితురాలు తనను వదిలేయాలని ప్రాధేయపడుతూ తలుపులు తెరిచేందుకు ప్రయత్నించగా.. జానీ మాస్టర్ ఆమెను అడ్డుకొని, లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం బయట ఎవరికైనా చెబితే అసిస్టెంట్ జాబ్ నుంచి తీసేయడమే కాకుండా చిత్ర పరిశ్రమలో అవకాశాలు రాకుండా చేస్తానని బెదిరించాడు. బాధితురాలి నిస్సహాయతను ఆసరా చేసుకున్న జానీ మాస్టర్ షూటింగ్‌ల పేరు చెప్పి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి హొటల్ గదులు, వ్యానిటీ వ్యాన్‌లలో అత్యాచారానికి పాల్పడ్డాడు. జానీ మాస్టర్ వేధింపులు, ఆగడాలను తట్టుకోలేకపోయిన బాధితురాలు కొన్ని నెలల పాటు ఇంట్లో ఒంటరిగా ఉండిపోయింది. కానీ, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఏమైనా పని ఉంటే అవకాశం ఇప్పించాలని నిందితుడు జానీ మాస్టర్‌ను సంప్రదించింది. తన లైంగిక వాంఛను తీర్చనన్నందుకు షూటింగ్ సమయంలో అందరి ముందు బాధితురాలిని అవమానపరిచేవాడు. మతం మార్చుకొని తనను పెళ్లి చేసుకోవాలంటూ జానీ మాస్టర్ బాధితురాలిని బలవంతం పెట్టాడు. ఒక రోజు జానీ మాస్టర్ బాధితురాలికి ఫోన్ చేసి షూటింగ్‌కు రావాలని సూచించాడు. దీంతో తన తల్లి ఇంట్లో లేదని, ఆరోగ్యం బాలేక ఇంట్లో ఉన్నానని తెలిపింది.

# నెలవారీగా నిధులు వారం వారం సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు పాలసీని రూపొందించామని తెలిపారు. ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేస్తామన్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను చేస్తూనే వాటికి సంబంధం లేకుండా సాగునీరు వచ్చే ఎత్తిపోతలు, ఆర్అండ్ఆర్, ఫారెస్ట్ క్లియరెన్స్ పనులను పూర్తి చేయాలన్నారు. సాగర్ ఎడమకాలువ లైనింగ్ పూర్తి చేయాలన్నారు. హై లెవెల్ కెనాల్‌కు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలు రూపొందించి పంపాలని అధికారులను ఆదేశించారు. డిండి, నక్కలగండి, ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్లో ప్రతిపాదనలు పంపిస్తే మంజూరు చేస్తామని, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి నిధులను ఇస్తామని చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని బునాదిగాని కాలువ, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు.

రూ.4400 కోట్లతో ఎస్ఎల్‌బీసీకి ఆమోదం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం రూ.4400 కోట్ల పెంచి కేబినెట్‌లో ఆమోదిస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి చెల్లిస్తామని, ఈ ప్రాజెక్టు మొత్తాన్ని 2027 సెప్టెంబర్ 20 నాటికి పూర్తి చేసి, సాగునీటిని అందిస్తామన్నారు. డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్ష చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ అనుమతులు తీసుకొచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. దీనిపై దృష్టి సారించాలని ఎంపీ రఘువీర్‌రెడ్డిని కోరారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ, బునాదిగాని కాలువలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువలకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు.

**టన్నెల్‌తో శాశ్వత పరిష్కారం: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా 4 లక్షల ఎకరాలకు గ్రావిటీ ద్వారా నీరు అందుతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టంగండి సిస్టర్స్ ద్వారా ఎత్తిపోసే దానికంటే ఇదే శాశ్వత పరిష్కారమన్నారు. అందుకే టన్నెల్‌ను మంజూరు చేయించామని, దానిని పూర్తి చేస్తామని చెప్పారు. పుట్టంగండిలో ప్రస్తుతం మరమ్మతులో ఉన్న నాలుగో మోటార్ ద్వారా తక్షణమే నీటిని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఎస్ఎల్‌బీసీని వేగంగా పూర్తి చేసేందుకు నెలకు రూ.30 కోట్లు ఇవ్వాలని కోరారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం డిండి ఎత్తిపోతల కింద దాదాపుగా పూర్తయిన గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను వర్షాధారంగా నీటిని నింపుకోవచ్చని వాటికి సంబంధించిన పనులను చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, వంశీకృష్ణ, కుందూరు జయవీర్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన

(మొదటి పేజీ తరువాయి)

తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనివిధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. జగన్ సభలకు డ్వాక్రా మహిళలను లాక్కుని వచ్చేవారని ఆరోపణలు చేశారు.మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి ఉండేదని తెలిపారు. 'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. తాను మొదటిసారి సీఎం అయిన తర్వాత 75 రూపాయలకు పెన్షన్ పెంచా. ఇప్పుడిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు నేనే పెంచా. ఉద్యోగులకు సెలవులు వచ్చినా జీతాలు ఇచ్చాం. ప్రతీ నెలకు ఒకసారి అధికారులు మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళిక చేశాను. నేను వెళ్లి పరిశీలించి ఇళ్ల వద్ద వారి సమస్యలు తెలుసుకున్నా. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడ్డ పఠాన్ కాజావలి కుటుంబానికి ఆదుకుంటాం. గాడి తప్పిన పాలనను గాడిలో పెడతామని మమ్మల్ని గెలిపించారు. అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు.

# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ



(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: హైదరాబాద్ విపత్తు నిర్వహణ- ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ సంస్థ (హైడ్రా)కు పూర్తిస్థాయి స్వేచ్ఛ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో, నాలాలపై ఉన్న అక్రమ కట్టడాల కూల్చివేతల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, రెవెన్యూ, నీటిపారుదల తదితర శాఖలకు ఉన్న విశేష అధికారాలను హైడ్రాకు ఇవ్వాలని నిర్ణయించింది. సంస్థకు చట్టబద్ధత కూడా కల్పించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సుమారు మూడు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. 'ఓఆర్ఆర్‌కు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లోని 24 పురపాలికలు, 51 గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని శాఖలకు ఉన్న స్వేచ్ఛ(అధికారాలు)ను హైడ్రాకు కల్పించేలా నిబంధనలను సడలించాం. వివిధ విభాగాలకు చెందిన 169 మంది అధికారులు, 946 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను డిప్యుటేషన్‌పై హైడ్రాలో నియమించాలని నిర్ణయం తీసుకున్నాం. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారు చేసేందుకు ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో 12 మంది అధికారులతో కమిటీ ఏర్పాటు చేశాం. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా పురపాలక, రెవెన్యూ శాఖల కార్యదర్శులు, ఐదారు జిల్లాల కలెక్టర్లు, ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే ఆథారిటీ, జియోలాజికల్ విభాగాల అధికారులు ఉంటారు..' అని పొంగులేటి తెలిపారు. 'హైదరాబాద్ నగరం కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేర్లను పెట్టాలని నిర్ణయించాం.

# పట్టభద్రుల సమస్యలు తెలిసిన ప్రసన్న హరికృష్ణకే పట్టం కడదాం





**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గి ఉండి సమస్యల పరిష్కార మార్గాలు బాగా తెలిసిన అసిస్టెంట్ ప్రొఫెసర్, విన్నర్స్ పబ్లికేషన్స్ సలహాదారులు, ప్రముఖ పోటీ పరీక్షల శిక్షకులు, విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు రావాలని పరితపించే ప్రసన్న హరికృష్ణ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత పట్టభద్రులపై కలదు. ప్రసన్న హరికృష్ణను గెలిపించుకుంటే చట్ట సభల్లో అట్టడుగు, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని, వచ్చే భావితరాల రాజకీయాలకు బాటలు వేసే యువకున్ని మనం గెలిపించుకున్నట్లు ఉంటుందనేది విశ్లేషకుల అభిప్రాయం. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి ప్రసన్న హరికృష్ణకే పట్టం కట్టాల్సిన గురుతర బాధ్యత వారిపై కలదు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న టీ. జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29న ముగియనుంది. దీంతో ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ లోగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని గడువు విధించింది.ఇక సెప్టెంబర్ 30 నుండి పట్టభద్రుల ఓటరు ఎన్ రోల్ మెంట్ మొదలు కానుంది.

### ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో ప్రసన్న హరికృష్ణ కు ఆత్మీయ అనుబంధం

ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ కు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో విడదీయలేని ఆత్మీయ అనుబంధం కలదు. ఆయన కొన్నేళ్లపాటు ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిలాబాద్, లక్షెటిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలపై పూర్తి స్థాయి పట్టును సాధించారు. అధ్యాపకుడిగా కొనసాగుతున్న సమయంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో విద్యార్థులకు ఉచితంగా కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యా అవకాశాలు, ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు అనే అంశాలపై విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి జిల్లా విద్యార్థులకు చేరువయ్యాడు. వివిధ ప్రాంతాల్లో తిరిగిన సమయంలో జిల్లా ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, వ్యవసాయ సాగు, నీటి పారుదల, విద్యావకాశాలను ప్రత్యక్షంగా చూసారు. విద్యార్థులకు జిల్లాలో ప్రస్తుతం ఉన్న విద్య సంస్థలు భవిష్యత్ లో ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉన్నత విద్య కేంద్రాలు, ముఖ్యంగా గిరిజన యూనివర్సిటీ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉన్నాడు. ఇటీవల తాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బోథ్, నెరడిగొండ, ఇచ్చోడ, ఆదిలాబాద్, ఉట్నూర్, జన్నారం, కడెం, మంచిర్యాల, ఖానాపూర్, నిర్మల్, బైంసా లలో ఏర్పాటు చేసిన సన్నాహక సదస్సులకు హాజరైన వారినుండి సమస్యలను తెలుసుకొని రాష్ట్ర స్థాయిలో తనకు ఉన్న పలుకుబడితో ఆయా వేదికల నుండే రాష్ట్ర స్థాయి నేతల దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరగా వారు కూడా సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

సాధారణ వ్యక్తిగానే జిల్లా అభివృద్ధికి పై పరితపించే ప్రసన్న హరికృష్ణ చట్ట సభలోకి అడుగుపెడితే జిల్లా సమగ్ర అభివృద్ధికి చేయూతను అందిస్తాడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉద్యోగ మార్గదర్శిగా ప్రసన్న హరికృష్ణ

తెలంగాణలో సుమారు 18 ఏళ్లుగా పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది అభ్యర్థులకు విన్నర్స్ పబ్లికేషన్స్ పుస్తకాల ద్వారా, మొటివేషనల్ స్పీచ్, కెరీర్ గైడన్స్, ఉచిత కౌన్సెలింగ్ ల ద్వారా సుపరిచితమైన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ నిరుద్యోగ, ఉద్యోగుల అభ్యర్థన మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్నారని సమాచారం. నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. తన పర్యటనలో ఆయన నేరుగా నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఉద్యోగులను ప్రత్యక్షంగా కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ సమస్యలను తెలుసుకోవడానికి తమ దగ్గరికే రావడం పట్ల నిరుద్యోగులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ తమ మద్దతు మీకే అని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. తన పర్యటనలో ఎక్కడ లైబ్రరీ ఉంటే అక్కడి అభ్యర్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఎలాంటి మెళకువలు పాటించాలని అనే అంశంపై మార్గనిర్దేశం చేస్తున్నారు. అనంతరం అక్కడే లక్షల రూపాయల విలువ చేసే ప్రామాణిక పుస్తకాలను, ఆన్లైన్ కోర్సులను ఉచితంగా అందజేస్తున్నారు. తన పర్యటనలో అక్కడక్కడ జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. తాను వెళ్లిన చోట్లలో నిరుద్యోగ, ఉద్యోగులనే కాకుండా అన్ని సామాజిక వర్గాల నేతలను కలుస్తూ వారి మద్దతును కూడగట్టుతున్నారు.

### జాబ్ క్యాలెండర్ ప్రకటన వెనుక ప్రసన్న హరికృష్ణ కృషి

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లోను వివిధ విద్యావేత్తలతో కలిసి ప్రసన్న హరికృష్ణ సైతం సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఉద్యోగ నియామకాల్లో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై తన మిత్రుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రెండుసార్లు కలిసి నిరుద్యోగుల అభ్యర్థనలను ముఖ్యమంత్రితో చర్చించి తాను నిరుద్యోగుల గొంతుకనని నిరూపించుకున్నారు.**



### యువతకు బాసటగా ప్రసన్న హరికృష్ణ

Strong Mind in a Strong Bodyµµ (మనస్సు బలంగా ఉంటే శరీరం బలంగా ఉంటుంది) అనే సామెత యువత పాటించాలని చాలా రకాల క్రీడా పోటీలు నిర్వహించి,యువతకు మద్దతుగా నిలిచారు.క్రీడలలో,ఉద్యోగసాధనలో విజయం సాధించినవారు భవిష్యత్ యువకులకు ప్రేరణగా,మార్గదర్శిగా ఉండాలని వారిని ప్రతీసారి సభలు ఏర్పాటు చేసి సన్మానించడం ప్రసన్న హరికృష్ణ గారి దూరదృష్టికి నిదర్శనం.

### 19 ఏళ్లు సర్వీస్ ఉండగానే ఉద్యోగానికి రాజీనామా చేసే యోచన

ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసన్న హరికృష్ణ ఇంకా 19 ఏళ్లు తనకు సర్వీస్ ఉండగానే చట్ట సభలోకి వచ్చి విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకురావచ్చు అనే భావనతో త్వరలోనే తన ఉద్యోగానికి రాజీనామా చేసి క్రియాశీల రాజకీయాల్లోకి రానున్నట్లు తన సన్నిహితుల ద్వారా తెలుస్తుంది.

### సామాజిక సేవకుడిగా ప్రసన్న అందించిన సేవలు

ఒక పక్క ఉద్యోగ బాధ్యతలను నిర్వరిస్తూనే మరోపక్క అనేక సామాజిక కార్యక్రమలలోను ప్రసన్న హరికృష్ణ ముందు వరుసలో ఉంటారు. చదువుకోవాలని తపన ఉండి పేదరికం కారణంగా చదువుకోలేని వారికి ప్రసన్న అండగా నిలిచి వారు కోరుకున్నచోట చదివేలా ఆర్థికంగా చేయుతను అందించి ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని కాట్నపల్లి లో అనాథలైన ఇద్దరు ఆడ పిల్లలకు అన్నగా నిలిచి ఆర్థిక సహాయంను అందించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా సిరికొండ ప్రాంతానికి చెందిన యువకుడికి వైద్యఖర్చులను అందించి తన ఉదారతను చాటుకున్నాడు. కేరళ వరదల సహయంలోను తన వంతు బాధ్యతగా నగదును అందించాడు. రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ లలో ఉచితంగా కెరీర్ గైడెన్సు క్లాసులను తీసుకున్నారు. ఇలా ఇటు విద్యావేత్తగాను అటు సామాజిక కార్యకర్తగాను సేవలు అందిస్తున్న ప్రసన్న హరికృష్ణ ను ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, వచ్చే భావితరాల రాజకీయాలకు బాటలు వేసే నియామకాన్ని మనం గెలిపించుకున్నట్లు ఉంటుంది.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం





**అనంతగిరి,సెప్టెంబర్20, (డైలీ రిపోర్ట్):** చిరుధాన్యాలతో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కిషోర బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సిడిపిఓ పారిజాతం అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోసిన అభియాన్ మహోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలను సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని చెప్పారు అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పోస్టాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు ప్రీస్కూల్ పిల్లలకు రాయడం చదవడం పుస్తకాలను కుడి నుండి ఎడమకు ఏ విధంగా పుస్తకాన్ని తిరగవేయాలి ఎల్కేజీ యూకేజీ పిల్లలకు విడివిడిగా కార్యక్రమాలు నేర్పించడం ఆటపాటలతోపాటు విద్యకు విద్యను అందించడం పై అవగాహన కల్పించారు గర్భవతులు బాలింతలు ఆరోగ్యంతో పాటు శిశువుల చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోషకాహార ప్రాధాన్యత వంట చేసే విధానాలు మార్పులు చేయడం వల్ల పోషకాలు నష్టపోకుండా ఎలా వంట చేయడంపై ప్రదర్శన ద్వారా తెలిపారు ప్రతి నెల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బరువులు ఎత్తులు తీసి తల్లులకు పోషణ గురించి అవగాహన ఇవ్వడం కూడా అంగన్వాడి టీచర్ల ద్వారా చేస్తున్నామని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సుష్మ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ, ఏపీఎం లక్ష్మి ,పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఫరీద్, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం: మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

### చెత్త వద్దు.. స్వచ్ఛతే ముద్దు: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 20: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని 15వ వార్డులో తడి చెత్త – పొడి చెత్త విషయమై డోర్ టు డోర్ మునిసిపల్ సిబ్బందితో కలిసి ప్రజలకు కమిషనర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల పైన, వీధులలో చెత్త వేయరాదని, తడి చెత్త పొడి చెత్త వేరుగా చేసి మున్సిపాలిటీ చెత్త బండిలో మాత్రమే చెత్త వేయాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, కౌన్సిలర్లు, మేనేజర్ అంజన్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గీతమ్ ఎన్ సీసీ యూనిట్‌ను తనిఖీ చేసిన కమాండర్







**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి , (డైలీ రిపోర్ట్):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఎన్ సీసీ యూనిట్ ను నిజామాబాద్ లోని 33 (తెలంగాణ) బెటాలియన్ ప్రధాన కార్యాలయ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన వెంట 33 (తెలంగాణ) బెటాలియన్, సంగారెడ్డి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ సిరియాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి.మధుసూదనరావు కూడా ఉన్నారు.తనిఖీ సందర్భంగా, కల్నల్ సునీల్ అబ్రహం గీతం ఎన్ సీసీ క్యాడెట్లతో ముఖాముఖి చర్చించడంతో పాటు, వారి అత్యుత్తమ పనితీరును ప్రశంసించారు. ఉన్నత ప్రమాణాలను చేరుకోవడానికి స్థిరమైన శిక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సామాజిక సేవకు మాత్రమే కాకుండా దేశ నిర్మాణంలో కూడా ఇరోధికంగా సహకరిస్తున్న ఎన్ సీసీ ప్రయోజనాలను సహ-పాఠ్య కార్యకలాపంగా ఆయన అభివర్ణించారు. ఎన్ సీసీ సర్టిఫికేట్ కలిగి ఉండడం వల్ల విద్యార్థి బయోడేటా విలువ గణనీయంగా పెరుగుతుందని, ఉద్యోగ అవకాశాలను 30 శాతం పెంచుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో వెయిటేజిని అందజేస్తుందని క్యాడెట్రక్కు కల్నల్ వివరించారు. సాయుధ దళాలలో ప్రత్యేక ప్రవేశ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, మహారాష్ట్ర ప్రభుత్వం ఎన్ సీసీ క్యాడెట్లకు పోలీసు ఉద్యోగాలలో ఐదు శాతం వెయిటేజీని మంజూరు చేస్తున్నట్టు కల్నల్ సునీల్ వెల్లడించారు.ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ శిబిరాలలో పాల్గొనడానికి ఎంపికయిన సలువురు గీతం ఎన్ సీసీ క్యాడెట్లను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. మహిత కొండూరి యువత మార్పిడి కార్యక్రమం-2024-25కు ఎంపికై నేపాల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. అబ్దుల్ హదీ పరీక్, నికేత్ సుందరాశెట్టి, మహితా కొండూరి, శిఖా సింగ్ రాథోడ్ లు సర్వీస్ సెలక్షన్ బోర్డ్ శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఎస్.రిత్విక, కె. కీర్తలు లక్షద్వీప్, కాకినాడలలో నిర్వహించనున్న ప్రత్యేక జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపికయ్యారు. ముకుల్ అస్సాంలోని స్పెషల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్ కు ఎంపికయ్యాడు.గణతంత్ర వేడుకలలో పాల్గొనే వారి తుది విడిత ఎంపిక చేయడం కోసం నిజామాబాద్ నిర్వహించనున్న క్యాంపుకు గోవిందు లిఖిత, ధరణికోట జీశాంతిక, శౌర్య కొండపల్లి ఎంపికయ్యారు. తొలుత, కల్నల్ సునీల్ అబ్రహంను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీసిస్ఎస్ఆర్ వర్మ, ఎస్సీసీ అధికారి ఎస్. అజయ్ కుమార్ లు స్వాగతించి, సత్కరించారు.

# తల్లి బిడ్డల సంక్షేమం కోసం పోషణ అభియాన్





- పోషణ అభియాన్ లో కిశోర బాలికల రక్తహీనత నిర్మూల చర్యలు చేపట్టాలి.
- గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల ఆవశ్యకత మీద అవగాహన కల్పించాలి.
- జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి.
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 20:** పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకు పోషకాహారం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకునేలా వారిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో ఈ నెల ఒకటి నుండి 30 వరకు నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసంలో సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల పోషణ, పోషకాహారం, పరిశుభ్రతపై వివరించాలన్నారు. జిల్లాలోని 1504 అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, తల్లి, బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతిరోజు గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు పాలు, గుడ్లు, పోషక విలువలు కలిగిన హారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి, ఆశ, వైద్య సిబ్బంది సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పోషణ, ఆరోగ్య శుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మురుపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించేలాచూడాలన్నారు. ముర్రుపాలు తాపడం వలన పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు, రోగనిరోధక శక్తి పెంపొందించుకుంటారని తెలిపారు. పోషణ లోపం కలిగిన పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఆరోగ్యవంతులుగా మార్చేలా చర్యలు చేపట్టాలన్నారు., ప్రతి చిన్నారి వయసుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా పోషక ఆహారాన్ని అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రక్తహీనత లోపం లేకుండా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషణ విలువలు ఉన్న ఆహారం తీసుకోవడంతో పాటు రాగులు, జొన్నలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు వంటివి తీసుకోవాలని సూచించారు. వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని మహిళా శిశు సంక్షేమ అధికారిణి ని ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి, వైద్య శాఖ సిబ్బందిచే కలెక్టర్ పోషణ అభియాన్ కార్యక్రమం అమలుపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అక్షరబ్యాస కార్యక్రమం, అన్నప్రాస కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, 7 వ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు, అంగన్వాడి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లి, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళా, శిశు సంక్షేమం,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ తల్లి బిడ్డల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వివిధ అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ప్రదర్శించిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డా 'గాయత్రీ దేవి , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా పిడి గీత, సిడిపిఓలు, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు అకౌంట్ లో ఉన్న డబ్బులు విడుదల చేయాలి

**జమ్మికుంట సెప్టెంబర్ 20,(డైలీ రిపోర్ట్):** దళిత బంధు అకౌంట్ లో ఉన్న డబ్బులు విడుదల చేయాలని శుక్రవారం నాడు జమ్మికుంటలో తిప్పారావు సంపత్ నేతృత్వంలో దళిత మాజీ ఎంపీటీసీలు సర్పంచులు ఓడితల బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చెప్పి దళిత బంధు అకౌంట్ లో ఉన్న డబ్బుల విడుదల కొరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## నూతన ఎస్సై తేజశ్రీ ని ఘనంగా సన్మానించిన శంకర్‌పల్లి ఆడపడుచులు



**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 20: (డైలీ రిపోర్ట్):** నూతన ఎస్సై తేజశ్రీ కి శంకర్‌పల్లి పట్టణ ఆడపడుచులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. పట్టణానికి చెందిన తేజశ్రీ ఎస్సై సెలెక్షన్స్ లో ఎస్సైగా ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ పోలీస్ అకాడమీలో ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకొని, సొంతింటికి చేరుకున్నారు. ఎస్సైగా ఎంపికై ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఇంటికి మొదటి సారి తిరిగి వచ్చిన సందర్భంగా తేజశ్రీని పట్టణానికి చెందిన మహిళలు వినాయకుని నిమజ్జనం రోజున గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సైని శాలువా, పూలమాలలతో సత్కరించారు.

## కోనపూర్ అంబేద్కర్ విగ్రహానికి పాల అభిషేకం చేసిన కన్నసాయి



**సంగారెడ్డి ,బీసెప్టెంబర్ 20(డైలీ రిపోర్ట్):** ఇన్ని రోజుల బానిసత్వానికి ఇదే ముగింపు రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది ప్రతి కుటుంబానికి రాజకీయాన్ని నేర్పిద్దాం రాజకీయ నాయకులు తయారు చేద్దాం అభివృద్ధి వైపు ప్రయాణిద్దాం అనే నినాదం ఇస్తూ పూల అంకరణ చేయడం జరిగింది ఇన్ని రోజుల నుంచి ఒక లెక్క ఇప్పటినుంచి ఒక లెక్క లే యువత మేలుకో పరిపాలిద్దాం పరిపాలన చేద్దాం.....మనతోనే ఏదైతే కాదే అన్నారో అదే చేసి చూపిద్దాం, డిగ్రీలు డిగ్రీలు ఉంచుకొని నిశ్శబ్దంగా ఎందుకుంటావ్.... బానిసలుగా తయారు చేసిన వాళ్ళనే బహు బలంగా తయారు చేసి రాజకీయాలకు తీసుకొద్దాం లే యువత మేలుకో.....

# వర్క్ ప్లేస్‌లో మహిళలకు భద్రత కల్పించాలి: మంత్రి సీతక్క



హైదరాబాద్: తాము పని చేస్తున్న ప్రాంతాల్లో మహిళల మీద వేధింపులను సహించేది లేదన్నారు మంత్రి సీతక్క. అలాగే, తాము తక్కువ అనే ఆలోచన నుండి మహిళలు బయటపడాలని సూచించారు. సవాళ్లు ఎదురైనప్పుడు పారిపోకూడదు అంటూ కామెంట్స్ చేశారు.మాదాపూర్‌లోని టెక్ మహీంద్రా క్యాంపస్‌లో %జ××% ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ తెలంగాణ 10వ వార్షిక లీడర్‌షిప్ సదస్సు జరిగింది. ఈ సదస్సును మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం, సీతక్క మాట్లాడుతూ..'మహిళలు సమాజ సృష్టికర్తలు. కానీ మహిళలను చిన్నచూపు చూసే మెంటాలిటీ ఉంది. అందుకే మహిళలు ఇంకా వెనకబడే ఉన్నారు. ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నా.. పురుషులే గొప్ప అనే భావన ఉంది. తక్కువ అనే ఆలోచన నుండి మహిళలు బయటపడాలి. నేను ఎవరి మీద ఆధారపడకుండా కష్టాన్ని నమ్ముకుని పనిచేశాను. మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యి మంత్రిగా సేవలు అందిస్తున్నాను. ఆదివాసి మహిళ అయిన నాకు పంచాయతీరాజ్ వంటి పెద్ద శాఖను ఇచ్చారు. 13వేల గ్రామ పంచాయతీలు, రెండు కోట్ల మంది ప్రజలకు సేవ చేసే బాధ్యతను నాకు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించి పట్టుదలతో పనిచేస్తున్నాను.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707